# కారు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు





ప్రమాదంలో గాయపడిన మల్లేషు, నాగేంద్రమ్మ, రామాంజనేయులులు

**బత్తలపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని గుమ్మళ్లకుంట బస్టాప్ సమీపంలో అపంతపురం, కదిరి జాతీయరహదారిపై గురువారం ఆటో, కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలైయ్యాయి. బాధితుల వివరాల మేరకు ముదిగుబ్బ నుండి బత్తలపల్లి వైపు ఆటో వస్తోంది. ఆటో గుమ్మళ్లకుంట బస్టాప్ సమీపంలోకి రాగానే మండలంలోని పత్యాపురంకు వెళుతోన్న మారుతి కారు రావడంతో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాళ్ల అనంతపురంకు చెందిన మల్లేషు, నాగేంద్రమ్మ, అనంతపురంకు చెందిన ఆటో డ్రైవర్ రామాంజనేయులులు తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు మరో ముగ్గురికి స్వల్ప గాయాలైయ్యాయి. క్షతగాత్రులను ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. తమకు ఎటువంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

# ఆముదంపంటలో పంటకోత ప్రయోగాలు



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

**బత్తలపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని రాఘవంపల్లి గ్రామంలో గురువారం అధికారులు ఆముదంపంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. రైతు కూనమనేని శ్రీనివాసులుకు చెందిన 18,4 సర్వేనెంబరులో 10ఇంటు10 కొలతలతో మొదటిసారి తెంపిన పంటకోత ప్రయోగంలో 2.160 కేజీల దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ కేఎల్ఎన్ శర్మ తెలిపారు. ఈ ప్రయోగాలను ఏఓ ఓబిరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రయోగాలలో విహెచ్ఏ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

# గొర్రెల చోరీపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయండి

**-రూరల్ సీఐకు విన్నవించిన బాధిత గొర్రెల యజమానులు**

**ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న బాధితులు కురుబ తిప్పయ్య, రంగరాజులు

తమకు జీవనాధారమైన లక్ష రూపాయలు విలువైన ఆరు గొర్రెలు, ఒక పొట్టేలును పథకం ప్రకారం మాయం చేసి దొంగలు ఎత్తుకెళ్లాలని బూటకపు కథ అల్లి మోసం చేస్తున్న వారిని విచారించి తమకు న్యాయం చేయాలని చోరీకు గురైన జీవాల యజమానులు వజ్రకరూరు మండలం తట్రకల్లుకు చెందిన కురుబ తిప్పయ్య, పందికుంటకు చెందిన రంగరాజులు కోరారు. గురువారం వారు పట్టణంలోని రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ బి.శేఖర్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం వద్ద వారు విలేఖరులతో మాట్లాడారు. తట్రకల్లు గ్రామానికి చెందిన తండ్రీ కొడుకులైన వెంకటేష్, సురేష్, రామప్ప, తిప్పయ్య, రంగరాజులు మొత్తం 400 గొర్రెలు ఉండగా రాత్రి మేపులకై కమలపాడు గ్రామంవద్ద రోడ్డు పక్కన చుట్టూ కంచె ఏర్పాటుచేసి గతనెల 25న వదిలగా వాటి సంరక్షణ బాధ్యతను వెంకటేశులు, అతని కొడుకు సురేష్‌తోపాటు రామప్ప తీసుకున్నారన్నారు. అయితే రాత్రి మందపై దొంగలు పడి గొర్రెలను ఎత్తుకెళ్లారని మద్యం మత్తులో నిద్రపోతున్న రామప్పకు వెంకటేశులు, సురేష్ చెప్పగా చోరి విషయం తమకు తెలిసిందన్నారు. తాము మంద వద్దకు వచ్చి చూడగా అందులో (కురుబ తిప్పయ్యకు చెందిన 4, పందికుంటకు చెందిన రంగరాజులు 3) తమకు చెందిన గొర్రెలు, పొట్టేలు చోరీ అయ్యాయని గుర్తించామన్నారు. 400 గొర్రెలున్న మందలో తమ ఇద్దరికి చెందిన గొర్రెలు, పొట్టేలు మాత్రమే చోరీ ఎలా జరుగుతుందని తమకు అనుమానం వచ్చి ప్రశ్నిస్తే కాపలాకువున్న ముగ్గురు బుకాయించారన్నారు. దీంతో తాము వజ్రకరూరు పోలీసులను ఆశ్రయించగా ఎస్ఐ వారికి విచారణ పిలపిస్తే తమ దొంగతనం ఎక్కడ బయట పడుతుందోనని గొర్రెలు మాయం చేసిన ముగ్గురు ఒకే మాట మీదకు వచ్చి కడమలకుంటకు చెందిన టీడీపీ నాయకుడి సూచనల మేరకు సురేష్ బ్లేడుతో తానే గాయం చేసుకొని పోలీసులు కొట్టారని పోలీసులపై ఆరోపణలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని రూరల్ సీఐకు విన్నవించినట్లు వారు విలేఖరులకు వివరించారు.

# 8న అనంతపురంలో జరిగే ధర్మ సంకల్ప సభను జయప్రదం చేద్దాం

**- విలేఖరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ఈనెల 8వ తేదీన ఆదివారం జిల్లా కేంద్రం అనంతపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే 'ధర్మ సంకల్ప సభ'కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మేధావులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరులసమావేశంలో ఎంపీపీచందా చంద్రమ్మ, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్ తదితరులు మాట్లాడారు. టీడీపీ పాలనలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన పాపాలు, అవినీతి బయటకు రావడంతో ఆయనపై కేసులు నమోదై జైలుకు వెళ్లాడని వాస్తవాలు ఈవిధంగాఉంటే తెలుగుదేశం పార్టీ మాత్రం చంద్రబాబు అరెస్టును సాకుగా చూపి ప్రజల్లో సానుభూతి పొందడానికి యత్నిస్తోందని వాపోయారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించడానికిగాను నిర్వహిస్తున్న ధర్మ సంకల్ప సభ జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్యనాయకులు అందరూ హాజరవుతున్నారన్నారు. ధర్మ సంకల్ప సభకు ముందు స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి సప్తగిరి సర్కిల్ వరకు భారీర్యాలీ నిర్వహించి అక్కడ సభకొనసాగించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని జగన్ కక్ష కట్టి ఎలాంటి ఆధారాలు లేని కేసులోఇరికించి అరెస్టు చేయించారని టీడీపీ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టి ప్రజలకు మరిన్నివాస్తవాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు అయినప్పటి నుండి ఆ పార్టీ డబ్బులిచ్చి క్యాడర్‌ను పోగు చేసుకొని ఆందోళనలు నిరాహార దీక్షలు చేస్తోందని ఆరోపించారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని చంద్రబాబు విషయంలో అదే జరిగిందని ప్రజలు విశ్వసిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.గోవిందు, వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యులు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ఒక బృహత్తర కార్యక్రమం

**-ఆమిద్యాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



ఆమిద్యాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

దేశ చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని ఈ కార్యక్రమం ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక పాఠశాల ఆవరణంలో గ్రామ సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు కమ్మ, బెస్త కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.వి.రమణ, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, తహశీల్దార్ జి.హరిప్రసాద్, ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యంపై సమగ్ర వివరాలు తెలుసుకొని వైద్య సేవలు అందించడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. 45 రోజులపాటు జరిగే ఉచిత వైద్య శిబిరాల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించి మందులు ఇవ్వడంతోపాటు ఆపరేషన్లు అవసరమైన వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద చేయించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ కుముద, డాక్టర్ వినీత బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ వెంకటేష్, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, ప్రియ, హెబ్షియా, హిమబిందు, నాగసురేఖ, ఆరోగ్య కార్యకర్తలు వెంకటేష్, రఘు, ముకుందర్, సీఓ భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**గుత్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



ప్రభుత్వ స్థలాలను తహశీల్దార్ పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మహబూబ్‌బాష హెచ్చరించారు. స్థానిక మోడల్ స్కూల్ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లు వేస్తుండడంతో ఆయన పరిశీలించారు. అక్కడ రాళ్లను తొలగించి ప్రభుత్వ స్థలాలంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్, సర్వేయర్లు సాయి, హాజి, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఎన్నికలపై మజ్దూర్ యూనియన్ ఎన్నికల ప్రచారం

**గుత్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



కార్మిక సంఘం నేతలు ప్రచారం చేస్తున్న దృశ్యం

రైల్వే శాఖలో జరగనున్న కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దాదాఖలందర్, రసూల్ గెలుపుకై సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు ఎన్నికల ప్రచారం గావించారు. ఈ సందర్భంగా అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ నెల 12న ఎన్నికలు జరగనున్నాయి. ప్రచారంలో ఎడిఎస్ నారాయణరెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి రామాంజినేయరెడ్డి, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ కార్యదర్శి నాయక్, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకు ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**గుత్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

పట్టణంలోని కో ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు నూతన పాలకవర్గం ఎన్నికలకు గురువారం షెడ్యూల్ విడుదలైంది. 13న ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. 19వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 21న ఓటర్ల తుదిజాబితా ప్రకటిస్తారు, 25ననామినేషన్లస్వీకరణ, 26న పరిశీలన, 27న నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వచ్చే నెల 5న పోలింగ్ జరగనుంది.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయ దినోత్సవ దృశ్యం

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

గురువు లేని సమాజాన్ని ఊహించలేమని,గురువుతోనే సమ సమాజం ఏర్పాడుతుందని విశ్వభారతి స్కూల్ కర్పండెంట్ షెకూన్,వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం ప్రపంచ (అంతర్జాతీయ) ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు.తదనాంతరం ఉపాధ్యాయులతె కలిసి కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో మలితరాలకు వవిలువలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యయుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యయులందరూ కూడా ఈ రోజు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు.పరిపూర్ణమైన వ్యక్తిగా వ్యక్తిగా తీర్చుదిద్దే శక్తి కేవలం ఉపాధ్యాయునికే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజ్వాన్ భాషా,పాఠశాల ఉపాధ్యాయులు,విధ్యార్థులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తిలో ఉరుసు ఉత్సవాలు

**గుత్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

గుత్తి కోట ప్రాంతంలో వెలసిన సయ్యద్‌షాబాషా ఖాద్రి అల్లై: 676 ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం గంధం, శుక్రవారం ఉరసు, శనివారం జియారత్ నిర్వహిస్తారని దర్గా కమిటీ తెలిపింది. మతసామరస్యానికి ప్రతీకగా వేల సంఖ్యలో భక్తులు ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు.

# నియోజకవర్గంలో అర్హత గల వారందరికీ ఓటును కల్పిస్తాం

**- ఆర్డిఓ తిప్పే నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఓ

**ధర్మవరం రూరల్ , సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని అర్హత గల వారందరికీ తప్పని సరిగా ఓటు హక్కును కల్పిస్తామని ఆర్డిఓ తిప్పేనాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయ ఛాంబర్‌లో వివిధరాజకీయ పార్టీనాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఇచ్చిన సలహాలు,సూచనలను ఆర్డిఓ దృష్టికి తీసుకొని వచ్చారు.ఇందులో భాగంగా గతంలో తాము ఓటు తప్పిదాలపై వినతి పత్రాలు ఇచ్చామని,ఆ సమాచారంపై మాకు సమాదానం కావాలని తెలిపారు.స్పందించి ఆర్డిఓ మాట్లాడుతూ మీ ఫిర్యాదుల మేరకు విచారణ నిష్పక్షపాతంగా కొనసాగిస్తున్నమని,అందరికీ న్యాయం జరిగేలా,అర్హత గల వారందరికీ ఓటు హక్కు కలిగేలా గట్టి చర్యలు తప్పక తీసుకుంటామని తెలిపారు.బిఎల్వోలు కూడా ఫారం-6,ఫారం-7లను భర్తి చేసేటప్పుడు అతి జాగ్రత్తగా,పారదర్శకంగా తమ విధులను నిర్వర్తించేలా చర్యలు చేపడతామని తెలిపారు.అదేవిధంగా బిఎల్వోలు ఎవ్వరు కూడా ప్రజా ప్రతినిధుల వద్ద వివిధ రాజకీయ పార్టిల ఇళ్లకు వెళ్లరాదని,అలా వెళ్లిన సమాచారం మాకు తెలిసినచో కలెక్టరన ఆదేశాల మేరకు బిఎల్ఓలపై కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యుగేశ్వరి దేవి,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న,వివిధ రాజకీయ పార్టి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపి బార్ కౌన్సిల్ తీరుపై మండిపడ్డ న్యాయవాదులు

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ఎపి బార్ కౌన్సిల్ కక్షదారుల పక్షాన దాఖలు చేసే పిటిషన్లపై వెల్ఫేర్‌స్టాంప్‌ను విపరీతంగా పెంచడంపై పుట్టపర్తి బార్ అసోసియేషన్ తీవ్రంగా మండిపడ్డారు. వెల్ఫేర్ ఫండ్‌నిమిత్తం వెల్ఫేర్ స్టాంప్‌ను 20 రెట్లు పెంచడం ద్వారా కక్షిదారులపై భారం పడుతుందన్నారు. దీనికి కక్షిదారులు అదనంగా రుసుము చెల్లింపు వ్యవహారం వ్యయప్రయాసాలకు లోనవుతారని, ఎపి బార్ కౌన్సిల్ క్రింది స్థాయిలో బార్ అసోసియేషన్‌ను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల ఆగ్రహానికి గురి చేసిందన్నారు. జిల్లా నుండి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిత్యం వహిస్తున్న రామిరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 4వ తేది నుండి 16వ తేది వరకు విధులు బహిష్కరిస్తున్నట్లు పుట్టపర్తి న్యాయమూర్తి రాకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కోర్టు బయట బార్ కౌన్సిల్ ఆఫ్ ఎపి నిర్ణయాన్ని వ్యతిరేకించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్ర రెడ్డి, శ్రీనివాసులు, లెక్కల యదుభూషణ్, నాగేంద్ర,రాజగోపాల్, మహేష్, మౌనిక, భారతి, బిందు, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరచిన సిబ్బందికి నగదు బహుమానం

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



ప్రోత్సాహక మెగా చెకను అందిస్తున్న దృశ్యం

ఆర్‌టిసిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రోత్సాహం నగదు బహుమానాలు ఇచ్చి సత్కరించారు. గురువారం ఆర్‌టిసి డిపోలో ఉత్తమ కండక్టర్లుగా ఎంపికైన వెంకటేశ్వర్లుకు రూ.500,శ్రీనివాసులు రూ.400లు, నిర్మల దేవి రూ.300, పెద్దన్న, శ్రీరాములు, మౌలాలీలకు రూ.100లు, చొప్పున డిఎం ఇనాయతుల్లా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే డీజల్ ఆదాచేసిన గంగాద్రినూర్ మహమ్మద్,వెల్డర్ సూర్యనారాయణ, కార్యాలయ సిబ్బంది గోవిందరావుకు తగిన ప్రోత్సాహకాలు అందజేరు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ, అంకిత భావంతో ఆర్‌టిసి సిబ్బంది పని చేసి సంస్థకు లాభాలు తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు.జిల్లాలోనే డిపోను ఆదర్శంగా తీర్చిదిద్దాలకు అందుకు సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ పెద్దన్న, ఎఎంఎస్ ఎస్‌పి నాయక్, శోభారాణి, శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ :** ఆర్‌టిసికి సంబంధించిన ప్రయాణికులసమస్యలు ఆర్‌టిసి డిపోమేనేజర్ ఇనాయతుల్లాకు డయల్‌చేసి మాట్లాడవచ్చని, గురువారం డిఎం ఒకప్రకటన విడుదలచేశారు. శుక్రవారం సాయంత్రం 4గంటలనుండి 5గంటలవరకు ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సు రవాణసమస్యలు, ఇతర సూచనలు, సలహాలు ఇవ్వవచ్చున్నారు. సంస్థ అభివృద్ధి కోసం మీ సలహాలు, సూచనలు, సమస్యలను 9959225857కు ఫోన్ చేసి మాట్లాడవచ్చున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు



కరపత్రాలు పంపిణి చేస్తున్న దృశ్యం

**అమరాపురం,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

మండల పరిధిలో వలస గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణము నందు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ .ఇతేంద్ర ఆధ్వర్యంలో ఎంపిడిఓ మునిస్వామి సమక్షంలో గురువారం నిర్వహించారు.ఈకార్యమ్రంలో మండల అగ్రిఅడ్వైజరీ కమిటీ నాగేంద్రప్ప, గ్రామ కార్యదర్శి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మునిస్వామి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా నిరుపేదలైన గ్రామీన ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈయన తెలిపారు.అదేవిధంగా స్థానికి సర్పంచ్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.విచ్చేసిన ప్రజలకు ఉచిత వైద్య సేవలను డాక్టర్ భార్గవ్,డాక్టర్ జయకుమార్,డాక్టర్ మురళీకృష్ణ,డాక్టర్ జయకుమార్,డాక్టర్ మురళికృష్ణ,డాక్టర్ చందన,డాక్టర్ లక్ష్మి,డాక్టర్ మనోహర్ నాయక్ తదితరులు సమక్షంలో దాదాపు 250 మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందజేశారు.ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది,ఆశా వర్కర్లు,అంగన్వాడి కర్కర్లు,ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

# హార్స్ రైడింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు హర్షణీయం

**- ఎస్.పి,ఎస్.వి.మాధవ రెడ్డి**



గుర్రపు స్వారీ చేస్తున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

హార్స్ రైడింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయడం హర్షణీయమని జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలిపారు. గురువారం బీడుపల్లి సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్‌జె స్పోర్ట్స్ అకాడమీని ఎస్పి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుర్రపు స్వారీ చేసిన ఎస్పి అనంతరం మాట్లాడుతూ, ఆర్‌జె స్పోర్ట్స్ అకాడమీలో హార్స్ రైడింగ్ రైఫిల్ షూటింగ్, స్కేటింగ్ మొదలగు వాటిపై నైపుణ్యమైన శిక్షణ తీసుకోవడం వల్ల నేషనల్ స్థాయిలో కాంపిటిషన్‌కు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ స్థాయిలో ఎంతో ప్రతిభ ఉన్న యువతకు సరైన నైపుణ్య శిక్షణలు లేక వారి ప్రతిభ మరుగున పడతున్నదని, అయితే ఇటువంటి వాటిలో శిక్షణ తీసుకోవడం వల్ల ఎంతో ఉన్నత స్థితికి చేరువవుతారన్నారు. ఇందులో అడ్మిషన్ పొందితే 10 సంవత్సరాలకు పైబడి ప్రతి ఒక్కరికి నైపుణ్యత కలిగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. నేషనల్ స్థాయిలో శిక్షణ ఇవ్వడంజరుగుతుందని, బెంగుళూరు, అనంతపురం, బళ్ళారి, ప్రొద్దుటూరు, అకాడమీ బ్రాంచ్‌లు ఉన్నాయి, ఇప్పుడు నూతనంగా పుట్టపర్తిలో ఎస్ఎస్‌బి కళాశాలలో ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వామీజి విద్యానరసింహ భారతి, సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఛైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఆర్‌జె స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ నవీన్, సందీప్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.



హార్స్ రైడింగ్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులతో ఎస్పి ఎస్.వి. మాధవ రెడ్డి

# ఆర్‌బికెను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ సలహా మండలి జిల్లా ఛైర్మన్

**కొత్తచెరువు, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మైలసముంద్రం గ్రామంలో ఉన్న రైతుభరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీచేశారు. 80శాతంసబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటగాఉలవలు పంపిణీ కార్యక్రమాన్ని ఆర్‌బికె స్థాయిలో పంటల పరిస్థితి సమీక్షించి రైతులతో మాట్లాడారు. రైతులు కావాల్సిన విత్తనములు సరఫరా చేయడం జరిగుతుందని ఛైర్మన్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిఎ ధనుంజయ, వైఎస్ఆర్‌సిపి నాయకులు గోపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ క్రికెట్ టోర్నీలో ఇండియన్‌సీనియర్స్ జట్టు విజయం

**కొత్తచెరువు, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



క్రీడా కారులను పరిచయం చేసుకుంటున్న యువనాయకులు చక్రధర్ రెడ్డి

మండల కేంద్రంలో గత 27 రోజులుగా నిర్వహిస్తున్న వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీలో ఇండిన్ సీనియర్స్ జట్టు విజేతగా నిలించింది. రాష్ట్ర వైకాపా సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 8వ తేదిన ప్రారంభమైన ఈ టోర్నీ గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. ఈ టోర్నీ నిర్వాహకులుగా వైకాపా యువనాయకులు చక్రధర్ రెడ్డి, ఆర్గనైజర్లుగా సాలమ్మగారి శివప్రసాద్ చౌదరి, బాలచంద్ర రెడ్డిలు వ్యవహరిస్తున్నారు. ఈ మ్యాచ్ నందు ఫైనల్‌కు చేరుకున్న ఇండియన్ సీనియర్స్, ఇండియన్ జూనియర్స్ జట్లు తలపడగా తొలుత బ్యాటింగ్ చేసిన జూనియర్ జట్టు 16 ఓవర్లకు 8 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఇండియన్స్ సీనియర్ జట్టు కేవలం 12 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేశారు. దీంతో పుట్టపర్తిలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న పోటీలకు కొత్తచెరువు సీనియర్స్ జట్టు ఎంపికైంది. ఈ సందర్భంగా మండల స్థాయిలో విన్నర్, ర్నరప్‌గా నిలిచిన ఇరుజట్ల సభ్యులను నిర్వాహకులు అభినందించారు. పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుండి విన్నర్, రన్నరప్‌గా నిలిచిన జట్లు 12జట్లకు పోటీలు నిర్వహించడం జరిగుతుందని, వారిలో విన్నర్ మరియు రన్నరప్‌గా నిలిచే జట్లకు నగదు బహుమతులు, షీల్డులను అందజేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో విన్నర్, రన్నరప్‌గా నిలిచిన జట్లకు కూడా తగిన బహుమతులు, షీల్డులను అందజేయడంజరగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.



చక్రధర్ రెడ్డిని సన్మానిస్తున్న యువకులు

# ఈ నెల 7న డయల్ యువర్ ఆర్టిసి డిపో మేనేజర్



ఆర్టిసి డిపో మేనేజర్ మోతిలాల్

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

ధర్మవరం డిపో బస్సుల రవాణా సమస్యలపైన ఏమైనా సలహాలు,సూచనలపైన ఈ నెల 7వ తేది ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డిపో మేనేజర్ మోతిలాల్‌తో డయల్ యువర్ ఆర్టిసి డిఎం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మోతిలాల్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రయాణికుల కోరకు ఆర్టిసి సంస్థ ఉందని తెలిపారు.సుఖవంతమైన ప్రయాణం కోరకు ఆర్టిసి కృషి చేస్తుందని తెలిపారు.డిపో మేనేజర్ సెల్ నంబర్ 9959225859కు కాల్ చేసి మాట్లాడవచ్చునని వారు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# గుప్తనిధుల త్రవ్వకందార్ల అరెస్ట్

**అమరాపురం,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

మండల పరిధిలో పేలుబండ గ్రామం చురువు మరువ సమీపంలో అమరాపురం కాంత రాజు,చిట్టనడుకు మంజునాథ్,జెసిబి డ్రైవర్ రామన్న,ఆలదపల్లి గురుమూర్తులు గుప్త నిధులు ఉన్నాయని అనుమానంతో జెసిబి ద్వారా మంగళవారం రాత్రి త్రవ్వకాలు జరుపుతుండగా పేలుబండ గ్రామ ప్రజలు అడ్డుకోని పోలీసులకు సమాచారం అందించినట్లు అమరాపురం ఇన్‌చార్జ్ ఎస్ఐ ముని ప్రతాప్ విలేకరులకు తెలియజేశారు.తక్షణం ఎస్ఐ తమ సిబ్బందితో వారిని అదుపులోకి తీసుకోని జెసిబిని సీజ్ జేసి గ్రామ ప్రజల సమాచారం మేరకు వారిని అరెస్టు చేసి మడకశిర కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.మండలంలో ఏ గ్రామంలోనైనా గాని గుప్తనిధుల త్రవ్వకాలు జరుగుతున్నట్లుగాని,అసాంఘిక కార్యకలాపాలుగాని జరుగుతున్నట్లు తమకు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసయ్య,రామాంజనేయులు,హెడ్ కానిస్టేబుల్ మధుసూధన్,పోలీసులు రఫిక్,రమేష్,శ్రీరంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా ఆరోగ్యరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష

**- హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక**



కార్యక్రమంలో మాట్లాడుతున్న దీపిక

**లేపాక్షి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామని హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక పేర్కొన్నారు. గురువారం లేపాక్షి మండలం కంచిసముద్రం గ్రామ పంచాయతీలో గల వివేకానంద జిల్లా పరిషత్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామ సచివాలయం వాలంటీర్లు, ఆశావర్కర్లు, హెల్త్ కార్యదర్శులు సచివాలయం పరిధిలో ఇంటింటిని సందర్శించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించే ప్రదేశాల గురించి హెల్త్ క్యాంపుల నిర్వహణ గురించి ఆరోగ్య సేవల గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. కుటుంబంలో ఎవరైనా అనారోగ్యంతో వుంటే వారికి కావాల్సిన పరీక్షలు, చికిత్సలు క్యాంపు ప్రదేశంలో గర్భవతులు, బాలింతలకు వున్న అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, అంటువ్యాధులు, ఆరోగ్యశ్రీ కంటి వెలుగు, పథకాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా మాత శిశు సంరక్షణ, పోషకాహారలోపం కలిగిన పిల్లల అనారోగ్య సమస్యలు, సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు, సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచు ఆదినారాయణ, ఎంపిటిసిలు జెకె ప్రభాకర్, ఆదినారాయణ, టౌన్ ఎ బ్లాక్ కన్వీనర్ సిఎం సాదిక్, సిసి, సీనియర్ నాయకులు ఆనంద్, శ్రీరామ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, గోపాలప్ప, వెంకటేష్, కృష్ణ బాబు, చరణ్, ఎంపిడిఒ నరసింహనాయుడు, తహశీల్దార్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, తదితర మండల అధికారులు, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈ క్రాప్‌బుక్ చేయించుకొన్న ప్రతిరైతు ఈకేవైసీ చేయించుకోండి -ఏఓ సరిత



రైతులతో మాట్లాడుతున్న ఏఓ

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 05 ప్రభాతవార్త,**

ఈ క్రాప్‌బుక్ చేయిం చుకొన్న ప్రతిరైతు ఈకేవై సీ చేయించుకోవాలని అగ్రికల్చర్ అఫీసర్ సరిత రైతులకు తెలిపారు. మండలంలోని కన్నేపల్లి గ్రామంలో ఎంపిఈఓ అమృత్ రైతులకు ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న తీరును పరిశీలించిన అనంతరం గ్రామంలో రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్‌బుకింగ్‌తోపాటు ఈ కేవైసి చేపించుకోవాలని రైతులకు తెలియజేశారు ఈ నెల 8 తేదీ ఈకేవైసి గడువు ముగుస్తుందని తప్పనిసరిగా ప్రతి రైతుకు ఈకేవైసి పూర్తిచేయాలని తెలిపారు.

# ప్రజల ఆరోగ్యం వైసిపి భాధ్యతగా తీసుకొంది

**-ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి**



కంటి అద్దాలు అందిస్తున్న దృశ్యం

**బ్రహ్మముద్రం అక్టోబర్ 05 ప్రభాతవార్త,**

ప్రజల ఆరోగ్యం వైసీపి ప్రభుత్వం భాధ్య తగా తీసుకొంటుందని ఎంపిపి కంభం చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండిగానిపల్లి పంచాయితీలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ సుజాతమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రజల అరోగ్య పరిస్థితులను వారి ఇంటివద్దకే వెళ్ళి అరోగ్య సమస్యలు తెలుసుకొని వారికి తగిన వైద్యం అందించే మహత్తర కార్యక్రమంను సీయం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారంచుట్టారని అన్నారు. అనం తరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ వారంరోజులుగా సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఎయన్‌యంలు ఇంటింటికి తిరిగి అరోగ్యస్థితిని తెలుసుకొని వారికి మందులు అందించే కార్యక్రమంను విజయవంతం చేశారని అన్నారు. అనంతరం డాక్టర్ రాజేష్‌కుమార్ వృధ్ధులకు వైద్యం అందించారు అనంతరం తహశీల్దార్ బాలకిషన్, జడ్‌పిటీసి ప్రభావతి, వైసీపి జిల్లాప్రచార కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఎంఈఓ ఓబుళపతి, అంగన్‌వాడి సూపర్ వైజర్ అంజినమ్మ, పంచాయితీ కార్యదర్శి అనీల్ వైయస్‌అర్ కంటివెలుగుకింద కంటిఅద్దాలు వృధ్ధులకు అందించారు. అనంతరం డ్వామా పీడి వేణుగోపాల్‌రెడ్డి కార్యక్రమంను సందర్శించి కార్యక్రమంలో పాల్గోని జగనన్న అరోగ్య సురక్షలో ప్రజలకు అందుతున్న వైద్యం వారికి అందించవల్సిన మందులు అందుతున్న తీరును పరిశీలించారు.

# వెటర్నరీ డాక్టర్లను నియమించాలని సిఈఓకు విన్నపం

**అమరాపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పశు వైద్య శాలల యందు వెటర్నరీ డాక్టర్లు లేక రైతులు మరియు గొర్రెల కాపర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశంలో జడ్పి సిఈఓ కేతన్ గార్గ్‌కు మరియు జిల్లా పరిషత్ అధ్యక్షురాలు గిరిజమ్మకు వినతి సమర్పించినట్లు అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి మరియు రొళ్ల జడ్పిటిసి అనంతరాజులు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న వెటర్నరీ అసుపత్రుల యందు సరైనా వైద్య సేవలు పొడి పశువులకు, గొర్రెలకు, మేకలకు వెటర్నరీ డాక్టర్లు లేని కారణంగా రైతులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన పశు వైద్య డాక్టర్లను సంప్రదించే పరిస్థితుల నెలకొన్నాయని వారు తెలిపారు. అదేవిధంగా కొన్ని గ్రామాల్లో నాటు వైద్యానికి మొగ్గు చూపి పరిస్తితులు నెలకొన్నాయని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పశు వైద్య డాక్టర్లను నియమించాలని వారు పేర్కొన్నారు.

# నేడు బసవనపల్లి, ఆలదపల్లిలో రిలే నిరాహార దీక్షలు

**అమరాపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

మండల పరిధిలో బసవనపల్లి, ఆలదపల్లి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు మరియు ఇంటింటికి కరపత్రాలు పంపిణి కార్యక్రమం శుక్రవారం చేపడుతున్నట్లు మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మడకశిర నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తిలు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. బసవనపల్లి యందు ఉదయం 10 గంటలకు, ఆలదపల్లి యందు 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, కావున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంస్థలు ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని రోరారు.

# కార్మిక చట్టాలు పాటించని సెక్యూరిటీ ఏజెన్సీలు




మూసివేసిన ఫ్యాక్టరీ ఇదే

**హిందూపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

హిందూపురం ప్రాంతంలోని గొల్లాపురం పారిశ్రామిక వాడలో మెగా స్టీల్స్ పరిశ్రమ వుయాతో వుడింది. పరిశ్రమకు బెంగుళూరుకు చెందిన ఫెడరల్ సెక్యూరిటీ ఏజెన్సీ వారు సెక్యూరిటీ నిర్వహిస్తున్నారు. ఇందులో పనిచేసే సెక్యూరిటీ గార్డు పెనుకొండ మండలం గుట్టూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు (50) విధి నిర్వహణలో వుండగా గురువారం ఉదయం 7 గంటల సమయంలో గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. ఇతనికి సంస్థ ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చెయ్యలేదని మృతి చెందిన తరువాత బహిర్గతమైంది. ఈ చట్టాలు ఏజెన్సీ వారు అమలు చేసి వుంటే బాధిత కుటుంబసభ్యులకు పిఎఫ్ ద్వారా కుటుంబ సభ్యులకు ఫించన్, బీమా అందేది. అదే విధంగా ఈఎస్ఐ ద్వారా కూడా తగు న్యాయం జరిగేది. సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాకం వల్ల బాధిత కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి ఏజెన్సీలు పుట్టగొడుగుల్లా తూముకుంట, గోల్లాపురం పారిశ్రామిక వాడల్లో ఎన్నో వున్నాయి. అదేవిధంగా లేబర్ కాంట్రాక్టు ఏజెన్సీలు వున్నాయి. కార్మికుల శ్రమను దోపిడీ చేసి నిర్వహణ సాగిస్తున్నాయి. కార్మిక చట్టాలు అమలు చేయని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని తూముకుంట పారిశ్రామికవాడ కార్మిక సంఘం అధికారులకు విన్నవించి ఆందోళనలు కూడా గతంలో చేసింది. అయినా కూడా చర్యలు చేపట్టలేదు. ఇటువంటి దారుణాలు జరిగినప్పుడు మాత్రమే నామమాత్రపు విచారణలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈ ఉభయ పారిశ్రామికవాడల్లో కార్మిక చట్టాలు అమలు చేయని పరిశ్రమ యాజమాన్యాలపై, లేబర్ కాం ట్రాక్టర్లు, సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని తూముకుంట పారిశ్రామికవాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు.

# గుండెపోటుతో సెక్యూరిటీ గార్డ్ మృతి



మృతి చెందిన రామాంజినేయులు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

హిందూపురం పారిశ్రామికవాడలోని గొల్లాపురం మెగా స్టీల్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్ రామాంజినేయులు (50) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. పెనుకొండ మండల గుట్టూరు గ్రామానికి చెందిన రామాంజినేయులు కొల్లాపురం పారిశ్రామిక వాడలోని పరిశ్రమలో విధి నిర్వహణలో వుండగా కుర్చీలో కూర్చొని గుండెపోటు రావడంతో కుప్పకూలాడు. కార్మికుని మృతిపై పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు రవికుమార్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు పాటించని ఏజెన్సీల నిర్వాకం పల్ల కార్మికుల జీవితాలు రోడ్డున పడుతున్నాయన్నారు. మెగా స్టీల్ పరిశ్రమకు బెంగుళూరుకు చెందిన ఫెడరల్ సెక్యూరిటీ ఏజెన్సీ సెక్యూరిటీ ఏజెన్సీని నిర్వహిస్తున్నారు. మృతి చెందిన కార్మికునికి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయలేదని ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనలు పాటించి వుంటే కార్మికులకు ఎంతో మేలు జరిగేదన్నారు. పారిశ్రామిక వాడలో ఇలాంటి ఏజెన్సీలు చాలా వున్నాయని సంబంధిత అధికారులు ఇప్పటికైనా వాటిపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# మరణ ధృవీకరణపత్రం ఇచ్చేందుకు ఇంత నిర్లక్ష్యమా

**-ప్రభుత్వాసుపత్రి ముందు మృతురాలి బంధువుల ఆందోళన**

**హిందూపురం టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**




ఆసుపత్రి ముందు బైటాయించిన మృతురాలి బంధువులు

హిందూపురం రూరల్ బీరేపల్లి గ్రామానికి చెందిన గర్భవతి చంద్రకళ గత నెలలో కాన్పు కోసం హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చింది. డెలివరీ సమయంలో గర్భవతి ఆడపిల్లకు జన్మనిచ్చి మృతి చెందింది. అయితే మృతురాలికి సంబంధించి మరణ దృవీకరణపత్రం ఇవ్వడంలో ఆసుపత్రి వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పలుమార్లు వైద్యులను వేడుకున్నా కణికరించలేదంటూ గురువారం మృతురాలి బంధువులు హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి ముందు బైటాయించి ఆందోళన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా మృతురాలి బంధువులు మాట్లాడుతూ కాన్పు సమయంలో తాము ఆసుపత్రిలో చేరితే వైద్యులు సరైన వైద్య సదుపాయాలు అందించలేదని వైద్యుల నిర్లక్ష్యంతోనే చంద్రకళ మృతి చెందిందని ఆరోపించారు. మృతి చెందిన అనంతరం మరణ దృవీకరణపత్రం కోసం పలుమార్లు ఆసుపత్రి వైద్యులను సంప్రదించినప్పటికి మీరు వెళ్లి సచివాలయంలో తీసుకోవాలంటూ పంపించి వేశారు. అక్కడికి వెళితే మీరు ఆసుపత్రి వద్దనే తీసుకోవాలని సచివాలయం సిబ్బంది సూచించారు. తాము మా బిడ్డను పోగొట్టుకుని మరణ దృవీకరణపత్రం కోసం కూడా ఇంత తిరగాల్సి వచ్చిందంటూ ఆగ్రహించిన మృతురాలి బంధువులు ఆసుపత్రి ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. మృతురాలి బంధువులకు మద్దతుగా సిఐటియు నాయకులు, బిఎస్‌పి నియోజకవర్గం కన్వీనర్ ఆదినారాయణ, తదితరులు ఆసుపత్రి ముందు బైటాయించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, బిఎస్‌పి నాయకులు మాట్లాడుతూ నిబంధనల మేరకు మృతి చెందిన 15 రోజుల్లోపే మరణదృవీకరణపత్రం అందచేయాలని నిబంధనలు వున్నప్పటికి ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగుల పట్ల కనీస బాధ్యత లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిపై అధికారుల పర్యవేక్షణ లోపం పల్ల ఇక్కడి వైద్యులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# వికలాంగ జట్టు కెప్టెన్‌కు ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

**హిందూపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ఈ నెల 12వతేదిన బంగ్లాదేశ్‌లో జరిగే అంతర్జాతీయ వికలాంగ క్రికెట్ పోటీల్లో భారత వికలాంగ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కెప్టెన్ వసంతకుమార్‌కు హిందూపురం ఎస్‌డిజిఎస్ యాజమాన్యం ఆర్థిక సాయాన్ని అందచేశారు. భారత వికలాంగ క్రికెట్ జట్టుకు హిందూపురానికి చెందిన వసంతకుమార్ ప్రాతినిధ్యం వహించడం సంతోషించతగ్గ విషయమని అంతర్జాతీయంగా రాణిస్తున్న వసంతకుమార్ భవిష్యత్తులో మరింత ఎదగాలని అదేవిధంగా బంగ్లాదేశ్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వసంత్‌కుమార్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రేవూరు చంద్రమోహన్, కార్యదర్శి వైశాలి, రాంప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్, ప్రసాద్, హేమంత్‌కుమార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష శిభిరంను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి






సురక్ష శిబిరంను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి న్యూట్రిషన్ స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**డి.హిరేహాళ్ అక్టోబరు 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సచివాలయం ఆవరణలో సర్పంచి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంను ప్రత్యేకాధికారి, ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనఖీ చేశారు. గురువారం ఆయన డిప్యూటి తహశిల్దారు బసవకుమార్, ఎంపీడీఓ బాస్కర్‌బాబు, పాలనాధికారి బలరాంరావు ఇతర అధికారులతో కలసి వైద్య శిబిరంను పరిశీలించి బుధవారం, గురువారం ఎంత మంది రోగులకు పరీక్షలు నిర్వహించారని వైద్యాధికారులు నజనీన్ ను విచారించారు. అనంతరం సిచివాలయ ప్రాంగణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్‌ను పరిశీలించి నిర్వాహుకులైన అంగన్వాడీ కార్యకర్తలను విచారించి ఆహార పదార్తాల వివరాలు తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా సచివాలయం వన్, సచివాలయం టూ ల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొత్తం 639 మంది రోగులను పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ తెలిపారు. పరీక్షలు నిర్వహించిన రోగుల్లో 5 మందిని మెరుగైన చికిత్సలకు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందని వారిలో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు పెద్దవారు ఉన్నారని వైద్యాధికారి వివరించారు. ఇందులో ప్రజా ప్రతినిధులుల ఎంపిటీసీ సుజిమహేష్, సింగాడి జగదీష్, సింగాడి మంజునాథ, బోయ నాగయ్య, ఖాశీంపీర, వైద్య సిబ్బంది ఎంహెచ్ ఈఓ రాజశేఖర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రతాప్, ఫార్మసిస్ట్ శివయ్య, ఆరోగ్య కార్యకర్తలు శివ, పార్వతి, రేఖ, శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీలు మల్లిక, జవహారి, మహిళా పోలీస్ స్వేత, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ సంభంధం అనుమానంతో బార్యను చంపిన కసాయి భర్త

**బెళుగుప్ప అక్టోబర్ 05 ప్రభాతవార్త,**

మండల పరిధిలోని గంగవరం గ్రామంలో భుధవారం రాత్రి అక్రమ సంభంధం అనుమానంతో బార్యను చంపిన కసాయి భర్త గంగవరం గ్రామానికి చెందిన రమేష్ తన భార్య అయిన అంజలి(24) కర్రతో తలపై కొట్టి చంపాడని యస్ఐ రామక్రిష్ణయ్య తెలిపారు యస్ఐ వివరాలమేరకు భార్య అక్రమం సంభంధం పెట్టుకొందన్న అనుమానంతో భార్యను చంపి పోలీస్ స్టేషన్‌లో రమేష్ లోంగిపోయినట్టు తెలిపారు కేసు నమోదు చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు పంపుతామని తెలిపారు.

# చిలమత్తూరు ఎస్ఐగా గంగాధర్



బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గంగాధర్

**చిలమత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండల ఎస్ఐగా గంగాధర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు బత్తలపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా గంగాధర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగాధర్‌కు పలురాజకీయ పార్టీల నాయకులతో పాటు పోలీసు సిబ్బంది, పాత్రికేయులు పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని, చట్టం ముందు అందరూ సమానులేనని ఆయన తెలిపారు.

# వైకాపా నుండి టిడిపిలోకి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేరికలు



గుండుమల కండువా వేసి ఆహ్వానిస్తున్న దృశ్యం

**అగళి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని ఖరీదాసనపల్లి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ భూతరాజు ఆ పార్టీకి రాజీనామా చేశారు. వారితో పాటు నాగమ్మ, మంజునాథ్, మంగమ్మ, వీరనాగమ్మ, హనుమంతరాయ, తదితరులు గురువారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గుండుమల తిప్పేస్వామి వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# వేరుశనగ రైతుల కష్టాలను తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల



వేరుశనగ రైతులతో తిప్పేస్వామి

**అగళి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ గురువారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర ్యంలో దీక్షలు చేపట్టారు. కొమరేపల్లి గ్రామంలో వేరుశనగ రైతుల కష్టాలను అక్కడికి వెళ్లి ఆయన అడిగి తెలుసుకున్నారు. వేరుశనగ సాగుకు పెట్టిన ఖర్చు రావడంలేదని ప్రతి ఏడాది ఈ వ్యవసాయ జూదంలో ఓడిపోతున్నామని వారు పేర్కొన్నారు. టిడిపి మరో ఆరు నెలల్లో అధికారంలోకి రావడం ఖాయమని మీ సమస్యలను పరిష్కరిస్తామని గుండుమల వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, శ్రీనివాస్, బసవరాజు, వెంకటేష్, కరియన్న, బసవరాజు, నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

**అమడగూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మండల సరిహద్దులోని అడమగూరు, బిల్లూరు ప్రధాన రహదారిలో గురువారం ఎస్ఐ బలరామయ్య వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం వాహనదారులతో ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ఆర్‌సిలు, లైసెన్స్‌లు కలిగి వుండాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. లేనియెడల జరిమానాతో పాటు కేసు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో చంద్ర, భార్గవ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

# ప్రాణాలైనా అర్పిస్తాం చంద్రబాబును రక్షించుకుంటాం

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల**



కార్యక్రమంలో పాల్గొన్న గుండుల తిప్పేస్వామి

**అగళి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎలాంటి ఆధారాలు లేని అక్రమ కేసులు బనాయించి రాజమండ్రి జైలులో వుంచారని చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్‌తో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం ఖరీదాసనపల్లి కొమరేపల్లి ఆలూడి గ్రామాల్లో నిరసన కార్యక్రమాలతో పాటు రిలేనిరాహారదీక్షల కరపత్రాలను పంపిణీ చేశారు. పెద్దఎత్తున మహిళలు హాజరై గుండుమలకు హారతులు పట్టి తిలకం దిద్దారు. అనంతరం రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండుమల మాట్లాడుతూ 45 ఏళ్ల రాజకీయ అనుభవం వున్న చంద్రబాబును ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి జైలుకు పంపడం ఎంతవరకు సమంజసమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందన్నారు. దోచుకోవడ ం, దాచుకోవడమే వీరిపని అని విమర్శించారు. ఒకప్పుడు ఎన్‌డిఎ కన్వీనర్ గా వున్న చంద్రబాబునాయుడు రాష్ట్రపతులను, ప్రధానులను స్వీకరణ నియమించడంలో ఎంపిక చేయడంలో కీలకపాత్ర వహించారని, అలాంటి విజన్ వున్న నాయకున్ని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకుంటుం దా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఏకంగా సైబరాబాద్ సిటీని నిర్మించాలని జీనోం సెంటర్‌ను ఫై ఓవర్ రోడ్ల ప్రాజెక్టులను నిర్మించారని ఎంతో ముందు చూపు వున్న నాయకున్ని అరెస్ట్ చేయడమేంటని విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి సంక్షేమంలో దూసుపోయే విధంగా పనిచేస్తుంటే అలాంటి వారిని అర్ధరాత్రి అరెస్ట్ చేశారని, చంద్రబాబును వెంటనే బేషరతు గా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి రాజన్న, వెంకటేష్, ఎటిఎం కరియన్న, మాజీ ఎంపిపి బసవరాజు, నరసింహప్ప, నరసింహమూర్తి, మల్లికార్జున, కృష్ణమూర్తి, జయకుమార్, మంజునాథ్, హనుమంతరాయప్ప, నారాయణప్ప, నందీష్, భూతరాజు, యువనాయకులు రవి, వినోద్, తిప్పేస్వామి, జయరాం, వికాస్, ఉగ్రప్ప, సోమన్న, పాల్గొన్నారు.

# నమ్మించి నట్టేట ముంచారు..

**-పేదల గుడిసెలు తొలగింపు దుర్మార్గమైన చర్య**

**-మహిళలు, పేదలు, సిపిఎం నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం**



గుడిసెలు తొలగిస్తున్న దృశ్యం



ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**-వ్యకాసం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు**

**చిలమత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

గుడిసెలు వేసుకున్న చోటే ఇంటి పట్టాలు ఇస్తామని నమ్మించారు, తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న పేదలకు హామి ఇచ్చారు, శాంతియుతంగా వుండమని అన్నారు, ఇంటి పట్టాలు ఇచ్చేది నిజం అని పేదలు నమ్మారు, మీరు పట్టాలు ఇచ్చే వరకు మేము గుడిసెలలో వుంటామని అంటే అలాగే అన్నారు. నమ్మి గుడిసెల్లో వుంటున్న పేదలపై ఒక్కసారిగా గురువారం తెల్లవారుజామున దాదాపు వంద మంది పోలీసులతో దాడి చేయడం, మహిళలని చూడకుండా ఈడ్చుకుంటూ విచక్షణ రహితంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు.

**మోహరించిన బలగాలు :** పేదల గుడిసెలు తొలగించేందుకు గురువారం తెల్లవారుజామునే కొడికొండ చెక్‌పోస్టు పరిసర ప్రాంతాల్లో పోలీసులు, అదనపు బలగాలు భారీగా మోహరించారు. డిఎస్‌పి కంజెక్షన్‌తో పాటు ముగ్గురు సిఐలు, నలుగురు ఎస్ఐలు, దాదాపు వంద మంది వరకు పోలీసులు, అదనపు బలగాలు వీరికి తహశీల్దార్, విఆర్‌ఒలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నాయి. భూస్వాధీనం పోరాట కేంద్రంలో ఓ యుద్ధ వాతావరణం నెలకొంది. పేదలను భయభ్రాంతులకు గురిచేసి అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షులు లక్ష్మినారాయణ, సిఐటియు జిల్లా నాయకులు రమేష్, కమిటీ సభ్యులు శివ, రహంతుల్లా, చరణ్, నరసింహ, సదాశివరెడ్డి, రాజు, మంజు, మహిళలు వున్నారు. అరెస్ట్ చేసిన వారిని విడుదల చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలో పలు ప్రాంతాల నుండి వచ్చిన సిపిఎం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పేదలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

